# 5 ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ బ్యాన్


### అశ్లీల కంటెంట్ స్ట్రీమింగ్‌పై కేంద్రం

**టీ మీడియా, ఫిబ్రవరి 25, న్యూఢిల్లీ** :ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అశ్లీల కంటెంట్ ప్రసారం చేస్తున్న ఐదు ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లపై కొరడా ఝుళిపించింది. ) కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.బ్యాన్ అయిన ఓటీటీ ప్లాట్‌ఫామ్స్:మూడ్ ఎక్స్ వీఐపీయల్ ప్లే ప్రో డిజి మూవీప్లెక్స్‌ల్ (జుగ్ను మంత్రిత్వ శాఖ ప్రకారం, ఈ ఐదు ఓటీటీలను ప్రభుత్వం నిషేధించింది. అశ్లీల మరియు అనుచిత కంటెంట్ ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణల ఫిర్యాదులతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

**యాక్సెస్ నిలిపివేతకు ఆదేశాలు**

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్--2021 ప్రకారం, అశ్లీలతకు వ్యతిరేక చట్టాల కింద ఈ ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌కు యాక్సెస్‌ను నిలిపివేయాలని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ ఓటీటీ వేదికలకు యాక్సెస్ నిలిపివేయబడింది.

**చట్టపరమైన ఆధారం..** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000లోని సెక్షన్ 69ఏ ప్రకారం, దేశ భద్రత, ప్రజా శాంతి, నైతిక విలువలు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆన్‌లైన్ కంటెంట్‌ను నిరోధించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఉంది. ఈ నిర్ణయం నేపథ్యంలో డిజిటల్ వేదికలపై కంటెంట్ నియంత్రణ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది.విస్తృత ప్రభావం..డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల పెరుగుతున్న ఈ కాలంలో కంటెంట్ నియంత్రణపై ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ పరిణామం సూచిస్తోంది. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఎంతో క్రియేటివిటీ స్వేచ్ఛను కలిగి ఉన్నప్పటికీ, ప్రేక్షకులకు సరైన కంటెంట్ అందించాల్సిన బాధ్యత ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్యతో డిజిటల్ కంటెంట్ నియంత్రణ అంశం మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది.




## ఓయో కీలక ప్రకటన..



**-ఏపీ, తెలంగాణ రాష్ట్రాలే మెయిన్ టార్గెట్!**

**టీ మీడియా, ఫిబ్రవరి 25, హైదరాబాద్ బ్యూరో:** ఓయో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తన వ్యాపార విస్తరణను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొత్తం 300 కంపెనీ సర్వీస్డ్ హోటళ్లను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించింది. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం నగరాలను ప్రధాన లక్ష్యంగా ఎంపిక చేసింది. హైదరాబాద్‌లో నిర్వహించిన హోటల్ భాగస్వాముల సదస్సులో ఈ కీలక ప్రకటన వెలువడింది. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ కేంద్రాలు, టియర్–2 నగరాల్లో తమ బలమైన ఉనికిని ఏర్పరచుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా సంస్థ వెల్లడించింది.

**డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళిక**

హైదరాబాద్‌లో అభివృద్ధి చెందుతున్న మెడికల్, బిజినెస్ టూరిజం రంగాల వల్ల ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలైన యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రాంతాలకు వచ్చే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. ఈ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని సంస్థ తన విస్తరణ వ్యూహాన్ని రూపొందించింది. ఇక ఏపీలో వైజాగ్ సహా విజయవాడ, తిరుపతి వంటి నగరాల్లో ప్రీమియం హోటల్స్ సంఖ్యను పెంచేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం.

## పాఠశాలలో అభివృద్ధి పనులకు భూమి పూజ



**టీ మీడియా, ఫిబ్రవరి 25,పెబ్బేరు:** బుధవారం సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఎన్జీవో గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ఎస్బిఐ సపోర్టెడ్ తో సూగూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల సూగూరు నందు గర్ల్స్ టాయిలెట్స్ శాంక్షన్ సంబంధించిన భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ భూమి పూజ కార్యక్రమానికి ఎస్ ఆర్ డి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కో ఆర్డినేటర్ శ్రీమతీ ఇందిరా భారతి కబీర్ ఎం ఎస్ డి ఎం ఈ ఓ జయ రాములు ఎ ఈ సురేష్ గారు గ్రామ సర్పంచ్ యాదమ్మ పరశు రాం ఉపసర్పంచ్ హుస్సేన్ పాఠశాల యాజమాన్యం వార్డు మెంబర్లు మైబు స్వామి హర్షవర్ధన్ చంద్రకాంత్ గ్రామ పెద్దలు అప్పరాల శ్రీను బెక్కం రాముడు చాకలి మధు వడ్ల బాలరాజు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఎం ఈ ఓ జయ రాములును గ్రామ సర్పంచ్ శాలువాతో సన్మానించారు అదేవిధంగా మన ప్రాథమిక పాఠశాలకు బాలికల టాయిలెట్స్ ప్యూరిఫైయర్ డ్రింకింగ్ వాటర్ సాంక్షన్ కావడం వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ కార్యక్రమంలోపిల్లల తల్లిదండ్రులు ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేయడం చేశారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్య



**టీ మీడియా, ఫిబ్రవరి 25, హైదరాబాద్ బ్యూరో:**రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీస్కి చెందిన ఒక విద్యార్థిని బుధవారం బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఆత్మహత్య చేసుకుని మరణించింది. వనపర్తికి చెందిన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థిని ఆర్. వసంత (18) విశ్వవిద్యాలయం లోపల ఈ దారుణ చర్యకు పాల్పడిందని పోలీసులు తెలిపారు. ఆమె తీవ్ర చర్యకు గల కారణం ఇంకా నిర్ధారించబడలేదు. ఈ సంఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. విశ్వవిద్యాలయ అధికారులు మృతదేహాన్ని భైంసాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. మృతదేహాన్ని నిశ్శబ్దంగా ఆసుపత్రికి తరలించినందుకు విద్యార్థి సంఘాలు వారిని విమర్శించాయి. అయితే, ఆత్మహత్యకు సంబంధించి అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదు.

## పెద్ద పులి సంచారం..



**-అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక**

**టీ మీడియా, ఫిబ్రవరి 25, జగిత్యాల** :జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. జిల్లాలోన కొడిమ్యాల, భీమారం మండల్లాలో సంచరిస్తూ ప్రజలన భయభ్రాంతులకు గురిచేస్తోంది. పులి సంచారంతో సమీప గ్రామాల ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పులిసంచారంపై సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.బుధవారం కొడిమ్యాలమండలం దమ్మయ్యపేట సమీపంలో గరటవాగు సమీపంలో పెద్దపులి సంచరిస్తున్న ట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో దమ్మయ్యపేట శివారులోని అడవుల్లో పరిశీలించిన అధికారులు పులి పాదముద్రలు గుర్తించారు. దీంతో దమ్మయ్యపేట, సమీప గ్రామాలపై సూరంపేట, తిరుమలాపూర్, సంద్రాలపల్లిగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బావులు, పొలాల దగ్గర వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మరోవైపు భీమారం మండలం మోత్కూర్ రావుపేట గ్రామ శివారులో గత రెండు రోజులుగా పెద్దపులి సంచరిస్తోంది. పొలాలకు వెళ్లే రైతులకు ఈ క్రూరమృగం ప్రత్యక్షంగా కనిపించడంతో వారు ప్రాణభయంతో పరుగులు తీశారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా, వారు రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.

## జీహెచ్ఎంసీ "దోమల " స్కాం



**-పంపకాల్లో తేడాలు రావడంతో వెలుగులోకి**

**టీ మీడియా, ఫిబ్రవరి 25, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భారీ స్కాం వెలుగులోకి వచ్చింది. దోమల నివారణకు ఫాగింగ్ చేసే వ్యవహారంలో భారీగా అవినీతి జరిగినట్లుగా తెలుస్తోంది. ఫాగింగ్ చేసే సిబ్బంది మధ్య పంపకాల్లో తేడాలు రావడంతో ఈ విషయం బయటపడింది.ప్రతి ఏటా దోమల నియంత్రణకు రాష్ట్ర ప్రుత్వం రూ32 కోట్లు ఖర్చు చేస్తోంది. బల్దియా ఉన్నతాధికారుల దోమల ఫాగింగ్ కోసం మల్కాజిగిరి సర్కిల్‌కు రోజూ 84 లీటర్ల డీజిల్ కేటాయించారు. అయితే ఎంటమాలజీ సిబ్బంది 84 లీటర్లలో కేవలం 24 లీటర్ల డీజిల్ దోమల ఫాగింగ్ చేసి.. మిగతా డీజిల్‌ను పక్కదారి పట్టించారు. ఆ డీజిల్‌ను పెట్రోల్ బంక్‌కు రూ.10 కమీషన్ ద్వారా అమ్మి.. మిగతా డబ్బును తీసుకున్నారు. అలా వచ్చిన సొమ్ములో ఫాగింగ్ చేసే సిబ్బందికి ప్రతి నెల రూ.5 వేలు ఇచ్చి, మిగతా డబ్బులను సూపర్‌వైజర్, ఏఈ, ఎస్ఈ పంచుకునేవారు. పంపకాల్లో తేడా రావడంతో ఫాగింగ్ చేసే సిబ్బంది ఈ విషయాన్ని బయటపెట్టారు. దీంతో ఆ వర్కర్స్‌ను ఇతర సిబ్బంది, ఎంటమాలజీ అధికారులు బెదిరించారు.ఇదిలా ఉంటే ఎంటమాలజీలో డీజిల్ పక్కదారి పడుతుందున్న విషయం బయటకు రావడంతో.. గత మూడు నెలల నుంచి డీజిల్‌లో మెలాథిన్ అనే కెమికల్‌ను కలిపి ఇస్తున్నారు. దీంతో డీజిల్‌ను అమ్ముకునే ఛాన్స్ లేకుండా పోయింది. అయినప్పటికీ ఫాగింగ్ పని తప్పించుకోవడానికి ఆ డీజిల్‌ను సిబ్బంది డ్రైనేజీలో పారబోస్తున్నారు. ఇలా నిధులు పక్కదారి పట్టడంతో పాటు, సిబ్బంది సరిగ్గా పనిచేకపోవడంతో నగరవాసులకు దోమల బెడద తప్పడం లేదు.

## ది బెస్ట్ స్కూల్ గా లిటిల్ స్కాలర్స్



**టీ మీడియా, ఫిబ్రవరి 25,పెబ్బేరు:** పెబ్బేరు మున్సిపాలిటీ లోని లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ కు కొనసాగుతున్న ఐఐటి అవార్డుల పరంపర మరియు తెలంగాణ లో ది బెస్ట్ స్కూల్ గా ఎంపికైన లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్ పెబ్బేరు పట్టణ కేంద్రంలో నెలకొన్నటువంటి లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూలులో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఐఐటీలో అత్యుత్తమ ప్రదర్శనను కనబరచడం జరిగినది మాస్టర్ తరుణ్ 3వ గ్రేడ్ లో స్టేట్ 1వ ర్యాంక్ కుమారి సిరి చందన 6వ గ్రేడ్ లో స్టేట్ 3వ ర్యాంక్ మాస్టర్ సాయిచంద్ర సాగర్ స్టేజ్ 2లో జోనల్ లెవెల్ 2వ ర్యాంక్ మాస్టర్ జి రంజిత్ 2వ ర్యాంక్ లో జోనల్ లెవెల్ 5వ ర్యాంక్ కుమారి భవిష్య 5వర్యాంక్ లో జోనల్ లెవెల్ 6వ ర్యాంక్ పొందడం జరిగినది ఈ విధంగా అత్యుత్తమ ర్యాంకులు పొందినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్ లో జేడి లక్ష్మీనారాయణ సిబిఐ ఎక్స్ జె డి కృష్ణ చైతన్య రెడ్డి మోటివేషనల్ అనలిస్ట్ వారి చేతుల మీదుగా ఉత్తమ ప్రదర్శనను కనబరిచినటువంటి మా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మెడల్స్ షీల్డ్ లు ప్రశంస పత్రాలను విద్యార్థులకు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రామస్వామి సార్ గారు పాఠశాల ప్రిన్సిపాల్ బి ప్రభావతి మేడం గారు పాఠశాల ప్రధాన సలహాదారులు ఎం వెంకటయ్య సార్ గారు మరియు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు మరెన్నో పొంది వారి యొక్క తల్లిదండ్రులకు పాఠశాలకు వారి వారి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మేడం మాట్లాడడం జరిగిశీది.

## మున్సిపల్ చైర్మన్ ను సత్కరించిన ఆలయ కమిటీ



**టీ మీడియా, ఫిబ్రవరి 25,పెబ్బేరు:**పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ను కలిసి పూల మాల శాలువాతో సత్కరించారు .పెబ్బేరు పట్టణాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రామలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యులు శివ మాల ధారణ చేసే స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పాఠశాలలో చిరుత హల్‌చల్

**-విద్యార్థులు బెంబేలు**

**టి మీడియా ,ఫిబ్రవరి 25, ఘజియాబాద్;** ఉత్తరప్రదేశ్‌లోని పాఠశాలలో పెను ప్రమాదం తప్పింది. ఒక చిరుత పులి పాఠశాలలోకి ప్రవేశించింది. కొద్దిసేపు లోపల తిరిగి బయటకు వెళ్లిపోయింది. ఆ సమయంలో పాఠశాల గదుల్లో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. దీంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీకెమెరాలో రికార్డ్ అయ్యాయి.బుధవారం ఉదయం కవినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవింద్పురంలోని గ్రీన్ ఫీల్డ్ స్కూల్లోకి చిరుతపులి ప్రవేశించినట్లుగా ఆట స్థలంలో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలో రికార్డైంది. పాఠశాల సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు, అటవీ శాఖ అధికారులు సంఘటనాస్థలికి చేరుకుని సోదాలు చేపట్టారు. పెద్ద ఎత్తున స్థానికులు, తల్లిదండ్రులు గుమిగూడారు. చిరుత పులి కారణంగా విద్యార్థులను పాఠశాలలోకి అధికారులు అనుమతించలేదు. పాఠశాల లోపల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**టీ మీడియా, ఫిబ్రవరి 25, రామకృష్ణాపూర్:**క్యాతనపల్లి మున్సిపాలిటీ అమరవాది చెరువు పూడిక తీత పనులు సామాన్య ప్రజలకు శాపంగా మారాయి.నిబంధనలకు విరుద్ధంగా, అతివేగంతో దూసుకెళ్తున్న ట్రాక్టర్ల వల్ల రోడ్లన్నీ మట్టిమయం కావడమే కాకుండా ప్రాణాంతక ప్రయాణానికి దారితీస్తున్నాయి.భగత్ సింగ్ నగర్ వద్ద బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మందమర్రి కి చెందిన చంటి మల్లేశ్వరి అనే మహిళ మృతి చెందడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ నాయకులు మాట్లాడుతు ?ఏ ఒక్క ట్రాక్టరుకు టార్పాలిన్ కవర్ లేదు. లైసెన్స్ లేని మైనర్లు రాష్ డ్రైవింగ్ చేస్తు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అయినా కాంట్రాక్టర్లు, సింగరేణి యాజమాన్యం, ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు కళ్లముందే ఇంత జరుగుతున్నా ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని ?వెంటనే సదరు కాంట్రాక్టరుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు.

## ఐక్యతతోనే ఆత్మగౌరవం

**-ఉద్యమాలతోనే హక్కుల సాధన**

**-రాష్ట్ర కార్యదర్శిబైకని రవీందర్ యాదవ్**

**టి మీడియా,ఫిబ్రవరి 25, ధర్మారం:**రాజ్యాధికారంతోనేయాదవ సామాజిక వర్గంతో పాటుబిసికులాలసమస్యలన్నీపరిష్కారంఅవుతాయని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బైకని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. రాజ్యాధికార దిశగా యాదవులు,బీసీలంతా ఐక్యంగా పయనించాలని ఆయనపిలుపు నిచ్చారు.ఈ సందర్భంగార వీందర్యాదవ్, పాత్రికేయులతో మాట్లాడుతూ. .రాజకీయభా గస్వామ్యంలేకుం డ సామాజిక న్యాయంసా ాధ్యం కాదనిస్పష్టం చేశారు.ఈక్రమం లోనేఈనెల28నా హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అధ్యక్షతననిర్వహించనున్న దక్షిణ భారత యాదవప్లీనరీ సమావేశాన్నివిజయవంతం చేయాలనికోరారు.తెలంగాణలో సుమారు 18 శాతం జనాభాకలిగినయాదవులకు జనాభా దామాషా ప్రకారం మంత్రి పదవి కేటాయించాలి అని,చట్టసభల్లో యాదవులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి అని రాష్ట్రంలో ప్రత్యేక యాదవ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి,దానికి ఏటా రూ.500 కోట్లు కేటాయించాలి అని 50 ఏళ్లు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5,000 చొప్పున పింఛన్ అందించాలి.రాజకీయ చైతన్యం,విద్య, సామాజిక ఐక్యతతోనే ఆత్మగౌరవం నిలుస్తుంది అని నిరంతర పోరాటాల ద్వారానే హక్కుల సాధన సాధ్యమవుతుంది.అని ఈ అంశాలపై సమాజానికి అవగాహన కల్పించేందుకే ప్లీనరీ నిర్వహిస్తున్నాం అని ఈ ప్లీనరీకి యాదవ సోదరులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటాలని రవీందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.





## సమాజ మార్పు కోసం

## యువత ముందుకు రావాలి

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :** మై భారత్ జాతీయ యువజన క్రీడలు మంత్రిత్వ శాఖ నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో యువజన సంఘాల రిజిస్ట్రేషన్, యువత చేరికలు జరిగాయి. గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ లోకా రెడ్డి మాట్లాడుతూ గ్రామ యువకులు అందరూ ఒక యువజన సంఘంగా ఏర్పడి మై భారత్ ద్వారా సమాజ సేవ కార్యక్రమాలు చేయాలని. సమాజ మార్పు కోసం ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సాయి కృష్ణ, మాజీ సర్పంచ్ రామకృష్ణ, నిస్వార్థ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ప్యార్సాని అరవింద్, ఉపాధ్యక్షులు సంతోష్, సభ్యులు బాలకృష్ణ, కార్తీక్, కళ్యాణ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## నిజాయితీ చాటుకున్న దంపతులు

**టీ మీడియా ,ఫిబ్రవరి 25, టేక్మాల్ ప్రతినిధి:**మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కోరంపల్లి గ్రామానికి చెందిన కటిక భాష ఇటీవల పనిమీద శంకరంపేట్ కు బయలుదేరాడు దారి మధ్యలో పర్సు పోగొట్టుకున్నాడు అందులో ఆయనకు సంబంధించిన కీలకమైన పత్రాలు మరియు నగదు ఉన్నాయి నగదు ఐదువేల రూపాయలు గుర్తింపు కార్డు ఆధార్ కార్డు పాన్ కార్డు పాన్ కార్డు డ్రైవింగ్ లైసెన్స్ పర్సులో ఉన్నాయి .సకాలంలో స్పందించిన సూరంపల్లి దంపతులు అటుగా వెళుతున్న సూరంపల్లి గ్రామానికి చెందిన కురుమ నరసింహులు మరియు ఆయన భార్య కురుమ లక్ష్మి లకు ఈ పర్సు లభించింది తమ నిజాయితీని చాటుకుంటూ వారు వెంటనే ఆ పర్సు స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు

**పోలీసులు అభినందనలు**

దంపతుల నిజాయితీని చూసి పోలీసులు వారిని ప్రత్యేకంగా శాలువాలు తో సన్మానించారు అభినందించారు అనంతరం పోలీసులు బాధితుడైన కటికే భాషను పిలిపించి తగిన . తన పోగొట్టుకున్న విలువైన పత్రాలు తిరిగి దొరకడంతో భాష ఆ దంపతులకు మరియు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




## పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

**టీ మీడియా ఫిబ్రవరి 25, టేక్మల్ ప్రతినిధి:**టేక్మాల్: మండల కేంద్రంలోని స్థానిక పరీక్షా కేంద్రాన్ని మెదక్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ తులసి రామ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షల నిర్వహణ తీరును ఆయన స్వయంగా పరిశీలించారు.వార్తలోని ముఖ్యాంశాలు: నిర్వహణ పరిశీలన: పరీక్షలు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అని ఆర్డీవో రమాదేవి పర్యవేక్షించారు. విద్యార్థుల హాజరు శాతం మరియు ఇన్విజిలేషన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాల తనిఖీ: విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా గదుల్లో తగినంత వెలుతురు, గాలి మరియు తాగునీటి సౌకర్యం ఉందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.క్రమశిక్షణ: పరీక్షా కేంద్రం సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును మరియు 144 సెక్షన్ అమలును పర్యవేక్షించారు.అధికారులకు ఆదేశాలు: పరీక్షల నిర్వహణలో ఏమరపాటుగా ఉండవద్దని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేలా వాతావరణం కల్పించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.



## బేటీ బచావో -- బేటీ పడావోపై అవగాహన సదస్సు

**-కేంద్ర సాధికారత కోఆర్డినేటర్ దయ అరుణ**

**టి మీడియా, ఫిబ్రవరి 25 ధర్మారం** :మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం వార్డు సభ్యులకు ప్రత్యేకశిక్షణకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేంద్ర సాధికారత కోఆర్డినేటర్ దయ అరుణ హాజరై,కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బేటీ బచావో బేటీ పడావో పథకంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా దయ అరుణ మాట్లాడుతూ.. బాలికల సంరక్షణ,వారికి నాణ్యమైన విద్యను అందించడం ప్రతి కుటుంబం సమాజం యొక్క ప్రాథమిక బాధ్యతఅనిపేర్కొన్నారు.గర్భంలోనే ఆడపిల్లలను చంపేయడం వంటి అమానవీయ చర్యలను అరికట్టాలి అని చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల అమ్మాయిల భవిష్యత్తు దెబ్బతింటుందని,వాటిని నిరోధించాలనిఅమ్మాయిలుచదువుకుంటేనే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని,అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరవేయడంలో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలనిసూచించారు.క్షేత్రస్థాయిలో ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండే ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుంటేనే మార్పు సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ బ్లాండిన, ఫిజియోథెరపిస్ట్ రవళి, సంతోష్,ఆయా గ్రామాల వార్డుసభ్యులుపాల్గొన్నారు.




## విడో కార్పస్ ఫండ్ చెక్ ను అందజేసిన ఎస్పీ

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :** పోలీసు కార్పస్ విడో ఫండ్ పోలీసు కుటుంబాలలో ఆర్థిక భరోసా కల్పిస్తూ, సంక్షేమానికి కొత్త వెలుగులు నింపుతోందని వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి తెలిపారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో, ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మరణించిన వనపర్తి జిల్లా రేవల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శివకుమార్ భార్య సుజాతకు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పోలీసు విడో కార్పస్ ఫండ్ కింద రూ. 1,00,000/- రూపాయల చెక్‌ను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసుశాఖ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను సాధ్యమైనంత త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా, మరణించిన పోలీస్ కుటుంబ సభ్యుల స్థితిగతులను తెలుసుకుని, పిల్లల విద్యా అభ్యసన వివరాలను ఆరా తీశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాల సంక్షేమం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తూ, వారికి నిరంతరం సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ కూడా త్వరితగతిన అందేలా కృషి చేయాలని కార్యాలయ ఏ.ఓ. గారికీ జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ.ఓ., సూపరింటెండెంట్ సునందన, రాజవర్ధన్, మరణించిన కానిస్టేబుల్ శివకుమార్ భార్య సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీని కలిసిన మున్సిపల్ చైర్మన్

## అభినందనలు తెలిపిన ఎస్పీ

**టీ మీడియా, ఫిబ్రవరి 25, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్ జిల్లా ఎస్పీ సునీత రెడ్డిని కలిసి పూల మొక్కను అందజేశారు. ఎన్నికైన చైర్మన్ కిశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పరిపాలన, పట్టణ అభివృద్ధి, ప్రజా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మహిళల రక్షణ, ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజా సమస్యల పరిష్కారం సమాజంలో విశ్వాసం, శాంతి, ప్రజల జీవన ప్రమాణాలు, భద్రత, క్రమశిక్షణ, చట్టపరమైన అవగాహన అన్నీ కలిసివచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజల అవసరాలు, భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగించాలని ఎస్పీ అన్నారు.


## వీధి దీపాల సమస్య



**-స్పందించిన కౌన్సిలర్**

**టీ మీడియా ,ఫిబ్రవరి 25,పెబ్బేరు:** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు లో విధి లైట్ల సమస్య గురించి వార్డు ప్రజలు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శివ దృష్టికి తీసుకురావడం జరిగింది. సమస్య గురించి ఇచ్చిన మాట ప్రకారం అడిగిన వెంటనే వీధి లైట్ల ను ఉదయం వేయించడం జరిగింది కాలనీ వాసులు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శివ కు ధన్యవాదాలు తెలిపారు .అలాగే ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 5వార్డులో ఉన్న ఎటువంటి సమస్యలను అయినా నా దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి మీ అందరిని కలుపుకపోతు మన వార్డు లోని సమస్యలను పరిష్కరించుకుందాం అని వార్డు ప్రజలకు తెలపడం జరిగింది.

## ఈ- వేలంలో తిరుమల శ్రీవారి వస్త్రాలు



**టీ మీడియా, ఫిబ్రవరి 25, క తిరుమల:** శ్రీవారికి భక్తులు సమర్పించిన పవిత్ర వస్త్రాలను టీటీడీ ఈ–వేలం వేయనుంది. మార్చి 02 నుంచి ఆన్‌లైన్‌లో ఈ వేలం ప్రక్రియ ప్రారంభం కానుంది.వివిధ రకాల వస్త్రాల లాట్లను కొనుగోలు చేయడానికి భక్తులు వెబ్‌సైట్ ద్వారా పాల్గొనవచ్చు.తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలు కొత్తవి,ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్నవి మొత్తం 287 లాట్ల ఆర్ట్ సిల్క్ చీరలు, హాఫ్ సారీస్, సిల్క్ చీరలు ,ఆర్డినరీ చీరలను వేలం వేయనున్నారు. మార్చి 02నుంచి మార్చి 09 వ తేదీ వరకు ఈ–వేలం ప్రక్రియ కొనసాగుతుంది.ఆన్ లైన్ వేలంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ – కొనుగోలు పోర్టల్ లో రిజిస్టర్ అయిన బిడ్డర్లు అర్హులు. వస్త్రాల ఇతర వివరాలకు స్థానిక జనరల్ మేనేజర్, ఏఈవో , టిటిడి, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో సంప్రదించాలి. హ్ట్ట్ప్జుాం://ఎశీఅబస్త్రశీశ్రీబ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ లేదా టిటిడి వెబ్ సైట్ షష్ఛ్.ఆతీబమ్ఖశ్రీఖ.శితీస్త్ర లేదా 0877–2264429 / 9959988470 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించగలరు.

